# Union Minister G.Kishan Reddy Visits AIIMS Bibinagar on 04-02-2026

ఈనాడు
epaper.eenadu.net

## ఎయిమ్స్‌ను నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

- ఈ సంవత్సరాంతానికి పూర్తిస్థాయి వైద్యసేవలు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్య పరికరాలను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**బీబీనగర్, న్యూస్‌టుడే:** కార్పొరేట్ తరహా వైద్య సేవలతో బీబీనగర్ ఎయిమ్స్‌ను దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎయిమ్స్ భవన నిర్మాణ పనులు ఈ సంవత్సరాంతానికి పూర్తవుతాయని, ప్రధాని మోదీ ప్రారంభిస్తారని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్‌ను మంగళవారం సందర్శించిన ఆయన నిర్మాణ పనుల పురోగతి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన పలు అధునాతన వైద్య పరికరాలను పరిశీలించారు. ఎయిమ్స్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకు 86శాతం పనులు పూర్తయినట్లు వెల్లడించారు. జనవరి నుంచి ఎమర్జెన్సీ సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రస్తుతం 250 పడకల్లో వైద్య సేవలు అందుతున్నాయని, ప్రతిరోజూ 1800 నుంచి రెండు వేల మంది ఓపీ పేషెంట్స్ వస్తున్నారని తెలిపారు. ఇక్కడ నెలకొన్న సాంకేతిక సమస్యలను సీఎంతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో హైదరాబాద్ నుంచి యాదాద్రికి ఎంఎంటీఎస్ రైల్వేలైన్ పనులు జరుగుతున్నాయని, బీబీనగర్‌లో మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ అమిత అగర్వాల్, మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, వేముల అశోక్, పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

Date : 04/02/2026 EditionName : GREATER HYDERABAD PageNo : 05

సాక్షి

# ప్రధాని చేతుల మీదుగా ఎయిమ్స్‌ను ప్రారంభిస్తాం

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**సాక్షి, యాదాద్రి:** బీబీనగర్ ఎయిమ్స్ భవన సముదాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్‌ను ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులు, అందుతున్న వైద్య సేవలపై ఎయిమ్స్ అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రూ.832 కోట్లతో చేపట్టిన ఎయిమ్స్ భవన సముదాయం పనులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. 201 ఎకరాల్లో 750 పడకలతో ఎయిమ్స్ రూపుదిద్దుకుంటోందని, ఇప్పటికే 86 శాతం పనులు అయ్యాయని తెలిపారు. జనవరి 1వ తేదీ నుంచి ఎయిమ్స్‌లో అత్యవసర సేవలు అందిస్తున్నామన్నారు. 850 మంది ఎంబీబీఎస్, పీజీ విద్యార్థులు చదువుకుంటున్నారని, నిమ్స్‌కు సంబంధించిన పాత బిల్డింగులు ఉండటం వల్ల పనులు సకాలంలో పూర్తికాలేదని, వాటిని ఆధునీకరిస్తూ పనులు చేపట్టామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఎయిమ్స్‌ను దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్యశ్రీ,, ఆయుష్మాన్ భారత్ సేవలు ఎయిమ్స్‌లో అందుతున్నాయని చెప్పారు. సీఎంతో మాట్లాడి ఎయిమ్స్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ వద్ద ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ఉంటుందని, ఇక్కడ పలు రైళ్లు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ అమితఅగర్వాల్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, ఉపాధ్యక్షుడు బూరనర్సయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పాశం భాస్కర్, తదితరులున్నారు.

04/02/2026 | Hyderabad | Page : 5
Source : https://epaper.sakshi.com/

# Centre cleared 4.5 lakh houses for State under PMAY: Kishan

**The Hindu Bureau**
HYDERABAD



Union Minister G. Kishan Reddy at AIIMS-Bibinagar on Tuesday.

Union Minister for Coal and Mines G. Kishan Reddy on Tuesday announced that the Centre has sanctioned 4.5 lakh houses for Telangana under the Pradhan Mantri Awas Yojana (PMAY). Of these, 1.3 lakh units will be constructed in urban areas and 3 lakh houses in rural regions, at a combined cost of ₹4,350 crore. The Central government's contribution will be ₹1.5 lakh per urban house and ₹72,000 per rural house, he said.

The Union Budget has also allocated ₹406 crore to Hyderabad-based Atomic Minerals Directorate for Exploration and Research. Institutions including International Advanced Centre for Powder Metallurgy & New Materials (ARCI), Centre for DNA Fingerprinting and Diagnostics(CDFD) and the National Institute of Animal Biotechnology (NIAB) have together received around ₹3,000 crore, he noted. He said the ₹10,000-crore BioPharma SHAKTI programme will significantly benefit the city. The National Institute of Pharmaceutical Education and Research (NIPER) in Hyderabad will also be upgraded.

Mr. Reddy said several ongoing infrastructure projects in Telangana will continue with Central support, including national highway works worth ₹42,000 crore. The proposed six-lane, 231-km Hyderabad-Vijayawada corridor will be built at a cost of ₹10,297 crore, while ₹21,629 crore has been earmarked for the northern section of the Regional Ring Road (RRR).

The Minister said the ₹1,110-crore AIIMS Bibinagar project, spread across 202 acres, will be completed by year-end. The 750-bed facility is receiving advanced medical equipment, and key services are already functional. A 24-storey hostel complex is under construction, and over 1,000 staff members have been recruited. The AIIMS currently hosts 880 students, including MBBS, specialist and nursing trainees. Around 1,800 outpatients visit daily, and a special facility, Amruth Nivas, is being developed for attendants. With 86% of construction completed, Mr. Reddy said treatment under Ayushman Bhava and Aarogyasri will remain free. An MMTS station will also be set up near the campus, he added.

ABN ఆంధ్రజ్యోతి

# సైట్ విజిట్ నిబంధన దుర్వినియోగం

- నైనీ విషయంలో మంత్రుల గొడవలు
- మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కనుమరుగే
- మెజారిటీ స్థానాల్లో మాదే గెలుపు: కిషన్‌రెడ్డి



బీబీనగర్ ఎయిమ్స్‌లో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

హైదరాబాద్/యాదాద్రి, ఫిబ్రవరి 3(ఆంధ్ర జ్యోతి): గనుల కేటాయింపులో టెండర్లు వేసే ముందు సైట్ విజిట్ చేయాలనేది దేశ వ్యాప్తంగా ఉన్న నిబంధనే అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందని.. అయితే దీన్ని తెలంగాణ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. 17 కంపెనీలు నైనీ బొగ్గు బ్లాకును విజిట్ చేస్తే ఒక్కరికి కూడా సర్టిఫికెట్ ఇవ్వలేదన్నారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టుకుంటున్నారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలో సుస్థిరమైన అభివృద్ధి కావాలనే ఆకాంక్షకు రెక్కలు తొడిగే బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశ పెట్టిందని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కనుమరుగు కానుందని కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో మెజారిటీ మునిసిపాలిటీలను బీజేపీ దక్కించుకోవడం ఖాయమన్నారు. మంగళవారం భువనగిరిలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునిసిపాలిటీలకు ఒరిగిందేమీ లేదని, కేసీఆర్ కుటుంబం ప్రజలను దోచుకోవడానికే పరిమితమైందని విమర్శించారు. దోచుకున్న సొమ్ము పంపకాల కోసం బీఆర్ఎస్‌లో పంచాయితీ నడుస్తోందన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు పంపకాల కోసం రోడ్డెక్కారని, ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని విమర్శించారు.

### ఈ ఏడాది చివరికి ఎయిమ్స్ పూర్తి..

బీబీనగర్ ఎయిమ్స్ నిర్మాణ పనులను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన భువనగిరి జిల్లాలోని ఎయిమ్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి, అందుబాటులో ఉన్న వైద్యసేవలపై ఎయిమ్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రూ.1,110 కోట్లతో చేపట్టిన ఎయిమ్స్ నిర్మాణ పనుల్లో ఇప్పటి వరకు రూ.832 కోట్లతో 85 శాతం పూర్తి చేశామని కిషన్‌రెడ్డి తెలిపారు.

04/02/2026 | Hyderabad Main_II | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

---

**HEALTHCARE | BOOST** **Works executed on 206 acres at cost of ₹1,110 cr**

# 2026 deadline for AIIMS: Kishan

**DC CORRESPONDENT**
**NALGONDA, FEB. 3**

Union minister G. Kishan Reddy on Tuesday said the restructured buildings of the All India Institute of Medical Sciences (AIIMS) at Bibinagar in Yadadri-Bhongir district would be inaugurated by Prime Minister Narendra Modi by the end of 2026.

Inspecting the construction works on the campus, Kishan Reddy said the state government had handed over old buildings for AIIMS which were not suitable for a national institution. The Centre therefore took up remodelling and reconstruction of hospital blocks, medical college, hostels and dining facilities with modern designs to meet national standards.



Union minister G. Kishan Reddy reviews the progress of the works at AIIMS Bibinagar, on Tuesday. — *BY ARRANGEMENT*

The works are being executed on 206 acres at a cost of ₹1,110 crore. Kishan Reddy said 80 per cent of the construction was complete and once finished, AIIMS Bibinagar would house a 750-bed hospital.

He pointed out that people from Nalgonda, Warangal, Karimnagar and Hyderabad would benefit from better road connectivity to Bibinagar AIIMS, located between the Outer Ring Road and Regional Ring Road. He also assured that he would request railway officials to stop more trains at Bibinagar station and said MMTS Phase-II would be extended up to Yadagirigutta.

AIIMS director Amit Agarwal and other officials accompanied the minister during the inspection.